నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, తెలంగాణ
11 సెప్టెంబర్ 2025


## చాకలి ఐలమ్మ తెగువ యువతరానికి స్ఫూర్తిదాయకం

**సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్**



**జవహర్ నగర్ సెప్టెంబర్ 10 (నినాదం):** చాకలి ఐలమ్మ తెగువ యువతరానికి స్ఫూర్తిదాయకమని భూస్వాములను ఎదిరించి పోరాడిన వీర వనిత అడుగుజాడల్లో పయనిద్దామని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ చాకలి ఐలమ్మ కాలనీలో చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోటపల్లి శంకర్ మాట్లాడుతూ ఐలమ్మ పోరాటం చరిత్రలో నిలిచి పోతుందని తమ హక్కులతో ప్రతి మహిళ చాకలి ఐలమ్మ వీరత్వాన్ని చాటుతూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల నరసింహ, స్వరూప, ఎల్లయ్య, జయమ్మ, కవిత, అశోక్ చారి ,గంగారం, యాదగిరి, స్వామి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రూప్ - 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు

**నంగునూరు మండల బిఆర్ఎస్వి నాయకులు**



**సిద్దిపేట, నినాదం:** గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు నంగునూరు మండల బిఆర్ఎస్వీ నాయకులు బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టని ప్రభుత్వం పై మండి పడ్డారు.. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలని ఎన్నికల్లో దొంగ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చి కనీసం 20వేల ఉద్యోగాలు వేయలేదని ఏద్దేవా చేశారు.. కెసిఆర్ ఇచ్చిన నోటిఫికేషన్ లు ఉద్యోగాల నియామక పత్రాలు ఇస్తూ పబ్బం గడుపుతున్నారని, గ్రూప్ 1 రద్దు చేయడం హర్ష నియమని ఎంతో మంది నిరుద్యోగ యువత కు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్వి నంగునూరు మండల కో ఆర్డినేటర్ తప్పేట పర్శరాములు, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, చంటి, ఇమ్రాన్, సంపత్ యాదవ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్ అదృశ్యం



**మిర్యాలగూడ సెప్టెంబర్10( నినాదం):** ఆటోడ్రైవర్ అదృష్యమైనట్టు కేసు నమోదు చేశామని రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య బుధవారం తెలిపారు. త్రిపురారం మండలం లచ్యంతండా గ్రామానికి చెందిన పానుగోతు సందీప్ అను అతను గత నాలుగు సంవత్సరాల నుండి మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో నివాసం ఉంటూ ఆటో నడిపించుకుంటూ జీవిస్తున్నాడు అతని పెద్ద కుమారుడు గత కొద్ది రోజులుగా మానసిక స్థితి సరిగా లేనందున ఇట్టి విషయమై ఈ నెల 8 ఉదయం 8:30 గంటల సమయంలో తన భార్య పద్మతో గొడవపడి ప్రకాష్ నగర్ లోని తన బావ నేనావత్ గోవింద్ ఇంటికి వెళ్లి వరంగల్లో చదువుతున్న తన చిన్న కొడుకు మహేష్ వద్దకు వెళ్లి వస్తాను నన్ను రైల్వే స్టేషన్ వద్దకు దింపి రమ్మని చెప్పగా తన బావ నేనావత్ గోవింద్ రైల్వే స్టేషన్ వద్ద దింపేసి వచ్చిన తర్వాత, కుటుంబ సభ్యులు పలుమార్లు ఫోన్ చేసినా కానీ ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తున్నది చుట్టుపక్కల వెతికినా గాని ఎలాంటి ఆచూకీ లభించలేదని పానుగోతు సందీప్ తమ్ముడు పానుగోతు మేఘ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**ఆకుల ఇంద్రసేనారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**



**మునుగోడు సెప్టెంబర్ 10 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా.చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని, బస్టాండ్ ఆవరణలో మండల రజక సంఘం ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య అధ్యక్షతన జరిగిన, వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాడు భూస్వాములకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరశాలి, వీరనారి చాకలి ఐలమ్మ అని తెలిపారు. కొంగు నడుముకు చుట్టి దేశ్ ముఖి దొరలని తరిమికొట్టి,తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికింది అలాంటి వీరవనిత గురించి నేటి తరానికి మనం తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. సుర్వి నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ ముకుటులోజు దయాకరాచారి, రజక సంఘం నాయకులు బాతరాజు యాదయ్య, అంజయ్య, పాలమాకుల అశోక్, కానుగు శివ, మలిగే బసవయ్య, తూర్పాటి శంకర్, వర్కల రాము, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్న పాలకవర్గాలు

**పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి**





**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 10 (నినాదం) :** విద్యను పేద వర్గాల విద్యార్థులకు అందని ద్రాక్షగా పాలకవర్గాలు మారుస్తున్నాయని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీల్లో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర 4వ మహాసభల విజయవంతంకై ఆహ్వాన సంఘ సమావేశం పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, ప్రధాన కార్యదర్శిగా ఏ.సాంబ పిడిఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వివిధ సామాజిక రంగాల నుండి మొత్తం 70 మంది సభ్యులతో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం అధ్యక్షులు రాఘవాచారి మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో ప్రగతిశీల విద్యార్థుల రాష్ట్ర మహాసభలు నిర్వహించుకోవడం స్ఫూర్తిదాయకమని, వనపర్తి జిల్లా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, లౌకిక శక్తులు, మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, కవులు, కళాకారులు, వ్యాపార వాణిజ్య వర్గాలు ఆదరించి మూడు రోజులపాటు జరిగే మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. విద్యారంగంలో వస్తున్న మార్పులు, సమస్యలపై చర్చించి వాటికి పరిష్కారాలు చూపే విధంగా ఈ మహాసభల్లో చర్చించి భవిష్యత్తు విద్యార్థి ఉద్యమ కార్యచరణను ఎంచుకోవాలని కోరారు. విద్యను పేద వర్గాల విద్యార్థులకు అందని ద్రాక్షగా మార్చే విధంగా పాలకవర్గాలు పనిచేస్తున్నాయని చెప్పారు. ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడి అనుమతులు ఇస్తు విద్యను వ్యాపారమయం చేస్తున్నాయని, వీటికి వ్యతిరేకంగా పిడిఎస్యూ వంటి విప్లవ విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సమావేశంలో పిడిఎస్యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కవి జనజ్వాల, జాతీయ నాయకుడు ఇ.విజయ్ ఖన్నా, పాలమూరు అధ్యయన వేదిక నాయకులు వెంకటేశ్వర్లు, నారాయణ, పిడిఎస్యూ జిల్లా అధ్యక్షుడు కె.పవన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్.రంజిత్, సహాయ కార్యదర్శి కె.గణేష్, రాష్ట్ర నాయకులు సైదులు, జిల్లా నాయకులు అనిల్, స్వామి, అరుణ్ కుమార్, అన్వేష్, రాధిక, స్వప్న, అనిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ





**మునుగోడు సెప్టెంబర్ 10 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడ మండలం.దామెర భీమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ఆధ్వర్యంలో, సేవాస్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు వొంగూరు విజయ్ భాస్కర్ రెడ్డి, సంస్థ డైరెక్టర్ వూరె సుగ్రీవ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ గోళ్లపెల్లి రత్నాకర్ సహకారంతో, దూర ప్రాంత గ్రామాల నుండి విద్యార్థులు సౌకర్యవంతంగా పాఠశాలకు రావడానికి ఉచితంగా, 1,30,000/- విలువైన సైకిళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, ప్రభుత్వ ఉపాధ్యాయులు గురిజ మహేష్ మాట్లాడుతూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామర భీమనపల్లికి సమీప గ్రామ ప్రాంతాల నుండి విద్యార్థులు కాలినడకన ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని, విద్యార్థులు ఏ ఇబ్బంది లేకుండా పాఠశాలకు రావాలని సేవాస్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు విజయ్ భాస్కర్ రెడ్డి గమనించి, విద్యార్థులు సౌకర్యవంతంగా ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యి తద్వారా విద్యాభివృద్ధి సాధించడానికి, విద్యార్థులకు ఉచితంగా సైకిళు అందజేయడం జరిగింది. మండల విద్యాధికారి మరియు దామెర భీమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ, సమీప ప్రాంత గ్రామాల నుండి విద్యార్థులు పాఠశాలకు రావడానికి పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారికి ఉచితంగా సైకిళ్లు అందించి విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేటట్లు,విద్యాభివృద్ధి సాధించేటట్లు కృషి చేసిన సేవాస్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు విజయ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ సుగ్రీవ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.సంస్థ డైరెక్టర్ రత్నాకర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉచితంగా అందించిన సైకిళ్ళను ఉపయోగించుకొని, ప్రతిరోజు పాఠశాలకు హాజరై, విద్యలో ప్రగతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, మర్రిగూడ మండల విద్యాధికారి మరియు జిల్లా పరిషత్తు దామెర భీమనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిట్టు శ్రీనివాస్, సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ గొల్లపెల్లి రత్నాకర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్, ఉపాధ్యాయులు సంజీవరావు, సికిందర్, పరంజి, వెంకటయ్య, స్వరూప రాణి, నుస్రత్ నజ్నీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి రక్ష రాహుల్‌గాంధీ

- తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్



**మునుగోడు సెప్టెంబర్ 10 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని, రాహుల్ గాంధీ కి మద్దతుగా యువజన కాంగ్రెస్ చేపట్టిన ఓట్ చోరీ కార్యక్రమంలో భాగంగా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 34వ బూతులో. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ అధ్వర్యంలో జరిగింది. ప్రతి ఇంటికి రక్షా రాహుల్ గాంధీ అంటూ అద్భుతమైన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి (టీపీసీసీ) జవహర్ బాల్ మంచ్, రాష్ట్ర కో ఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్. పాల్గొని, బి జే పీ చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకి తెలియజేసారు. యువజన కాంగ్రెస్ కి మద్దతు ఇస్తూ ఈ కార్యక్రమాన్ని, విజయవంతం చేసారు. ఈ కార్యక్రమం లో నారి బాలరాజు, పసుల రాజు, చేర్కా కాషమ్మ, వీరమళ్ళా విజయా, పసుల బిక్షపతి, పగిల్లా అంజయ్య,తూర్పటి లక్ష్మి, గుండాల సునీత, పగిల్లా హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు



**కోదాడ, సెప్టెంబర్ 10(నినాదం):** సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ఈనెల 16వ తారీఖున కోదాడ పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్ లో జరగనున్నందున సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం కోదాడ సిపిఐ పార్టీ కార్యాలయం జరిగిన కోదాడ నియోజకవర్గం పరిధి జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు కుటుంబంలో జన్మించిన సుధాకర్ రెడ్డి వారి పెద్దనాన్న తండ్రి వారసత్వంతో ప్రజా ఉద్యమాల వైపు ఆకర్షింపబడినడని 83 సంవత్సరాలు సంపూర్ణంగా జీవించిన ఆయన 2025 ఆగస్టు 22న భౌతికంగా మన నుంచి దూరమయ్యారని అన్నారు. ఆయన కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు విధానాలకు నీతి నిజాయితీగా చివర వరకు అంకితభావంతో పాటుపడిన మహానేత వారి జీవితాన్ని అంకితం చేసిన దాతృమూర్తి చివరకు తన భౌతికాయాన్ని పరిశోధన నిమిత్తం వైద్యశాలకు అప్పగించారని అన్నారు. ఈ సంతాప సభకు భారీ నీటిపారుదల శాఖ మాత్యులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, ఎస్ కె లత్తు, హనుమంతరావు సాయి బెల్లి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని రసాయనాలను ఆహార పదార్థాలలో వినియోగించవద్దు

- ఇది చట్టపరమైన నేరం
- ఫుడ్ సేఫ్టీ అధికారి శివశంకర్ రెడ్డి



**మునుగోడు, సెప్టెంబర్ 10 (నినాదం):** మునుగోడు మండల కేంద్రంలోని, చౌటుప్పల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన. మహాలక్ష్మి సీట్ హౌస్ దుకాణం పై ఒక వ్యక్తి పిర్యాదు చేయగా, ఆ వ్యక్తి ఫిర్యాదు మేరకు, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ దుకాణంలో వాడే రసాయనాలను పరిశీలించారు. పదార్థాలకు వాడే రసాయనాలు నాణ్యత లేకపోవడంతో పాటు తయారు చేసే ఆహార పదార్థాలలో ఈగలు దోమలు కనిపించాయి. దుకాణం యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేసి కేసు నమోదు చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి. నాణ్యతలేని రసాయనాలను, ఆహార పదార్థాలలో వినియోగించి. ప్రజలకు హాని కలిగిస్తే సహించేది లేదని ఇది చట్టపరమైన నేరమని హెచ్చరించారు.

## మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య



**మహాముత్తారం, సెప్టెంబర్10 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన దేవేందర్ 33 అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఈ నెల 8న పురుగుల మందు సేవించిన దేవేందర్ ను కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి బార్య కావటి స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దర్యాప్తు అధికారి హెడ్ కానిస్టేబుల్ డి రాజయ్య తెలిపారు.


## మానవత్వం చాటుకున్న స్నేహితులు



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 10 (నినాదం):** స్నేహితులు అంటే సుఖాల్లో నే కాదు కష్టాలలో సైతం వారి వెంట ఉండాలని అంటారు. అలాంటి నానుడిని నిజం చేశారు 2002 బి2004 సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ ఇ సి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన తమ స్నేహితురాలు చైతన్య ఇటీవల మృతి చెందడంతో బుధవారం స్నేహితులంతా కలిసి ఆమె కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులోను వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్థిక సాయం అందజేసిన వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. స్నేహితులు కరుణాకర్, నాగ బ్రహ్మాచారి, రామకృష్ణ,రవి వెంకట్ ,పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ

**రజక సంఘం మండల అధ్యక్షుడు బాతరాజు సత్తయ్య**



**మునుగోడు సెప్టెంబర్ 10 (నినాదం):** మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు మునుగోడు రజక సంఘం అధ్యక్షులు బాతరాజు సత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు బాతరాజు సత్తయ్య. అనంతరం వారు మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ పోరాట స్ఫూర్తిని చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పు కనిక చాకలి ఐలమ్మ అని అన్నారు. బహుజన చైతన్యానికి మహిళా ధీరత్వానికి ప్రత్యేకగా నిలిచిన గొప్ప వ్యక్తి ఐలమ్మని అన్నారు. ఈ భూమి ఉన్నంతవరకు భూమి మీద మానవ జన్మ ఉన్నంతవరకు చాకలి ఐలమ్మని మర్చిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో, నియోజకవర్గం అధ్యక్షుడు రేవెల్లి అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శి రేవెల్లి సైదులు, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, గురిజా రామచంద్రం, తిరుపారి వెంకటేశ్వర్లు, పగిళ్ల శ్రీరాములు, వట్టి కోటి నరసింహ మాజీ వార్డు సభ్యులు, సైదులు, నవీన్, గణేష్, ఎల్లయ్య, శ్రీను, రేవెల్లి సాయిలు, రేవెల్లి సైదులు (టైలర్), దొమ్మాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 10 (నినాదం):** చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు భూస్వాములకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ విరోచితంగా పోరాటాలు నిర్వహించి వీరవనితగా నిలిచిందన్నారు. ఆమె చూపిన ఉద్యమ మార్గదర్శిని కార్యకర్తలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, చౌగాని సీతారాములు, వన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు నాయకులు తిరుపతి రామ్మూర్తి, దేశిరాం నాయక్, కోడిరెక్క మల్లయ్య, గోవర్ధన, అరుణ, చౌగాని వెంకన్న, పాపిరెడ్డి, నాగేశ్వర రావు, రామారావు, మణెమ్మ, మున్నీ, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.


నినాదం
గురువారం
11 సెప్టెంబర్
2025



తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# గడువులోపు ఎన్నికలు జరిగేనా..?

ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు బిజీ..
రాజకీయ వర్గాల్లో అనిశ్చితి..
42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తర్వాతే ఎన్నికలు.?
సెప్టెంబర్ 30 వరకు తీరనున్న హైకోర్టు..



**కోదాడ (నినాదం):** 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని, అది కూడా చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులు నాలుగు నెలలుగా రాష్ట్రపతి వద్ద పెండిగ్‌లో ఉన్నాయి. ఇటీవల పంచాయతీరాజ్, మునిసిపల్ చట్టాలను సవరిస్తూ మరో రెండు బిల్లులను అసెంబ్లీ ఆమోదించి, గవర్నర్‌కు పంపగా.. అవీ పెండింగ్‌లో ఉన్నాయి. చట్టబద్ధంగా రిజర్వేషన్ కల్పించాలంటే రాష్ట్రపతి, గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులకు ఎవరో ఒకరి వద్ద ఆమోద ముద్ర పడాల్సిందే. వాస్తవానికి బిల్లులకు ఆమోదముద్ర పడకుంటే.. నేరుగా జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావించింది. కానీ, ఎవరైనా కోర్టుకు వెళ్తే ఆ జీవోను కొట్టివేసే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో బిల్లుల ఆమోదం కోసం మరికొంత కాలం వేచి ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. సెప్టెంబరు 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో.. బీసీలకు రిజర్వేషన్ల కల్పన కోసం తాము ఏం చేశామన్నది వివరిస్తూ కొంత సమయం కోరాలని సర్కారు యోచిస్తోంది. ఎంత గడువు కోరదామనే అంశంపైనా తర్జనభర్జన నడుస్తోంది. రెండు లేదా మూడు నెలల సమయం ఇచ్చేందుకు హైకోర్టు అంగీకరిస్తే.. ఎన్నికలు నవంబర్ నెలలో నిర్వహించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు...

**చల్లారిన పొలిటికల్ హీట్..**

ఈనెల 15న కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీల సమరభేరి సభను నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలు జరుగుతాయా అనేది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లోనే సందేహం తలెత్తుతుంది. ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్ల వివరాలు, రాజకీయపక్షాల నాయకుల సమావేశాలు జిల్లా, మండల స్థాయిలో నిర్వహిస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం గ్రామాల్లో నెలకొన్న పొలిటికల్ హీట్ ను చల్లార్చినట్లు అయ్యింది. జిల్లా కాంగ్రెస్ కమిటీలను, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నికను కూడా రెండు మూడు నెలల్లో పూర్తిచేసేలా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణను రూపొందించింది. ఈ పరిణామాలను పరిశీలిస్తుంటే స్థానిక సమరం నిర్వహించడంలో మరి కొంత జాప్యం జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

**నోటిఫికేషన్ తరువాతనే సమరంలోకి..**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేస్తుండడంతో గ్రామాల్లో రాజకీయపక్షాల నాయకులు ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు సన్నద్ధమవుతున్నారు. ఎన్నికల హడావుడి గ్రామాల్లో ప్రారంభమైంది. వినాయక నవరాత్రుల సందర్భంగా వివిధ రాజకీయ పక్షాల నాయకులు విగ్రహాల ఏర్పాటుకు, అన్నదానాల నిర్వహణకు తమ వంతు విరాళాలు అందజేసి ఓటర్లను ప్రసన్నంచేసు కున్నారు. గ్రామాల్లో ఓటర్లను ఆకర్షించే పనుల్లో నిమగ్నయ్యారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొనడంతో రాజకీయ పక్షాల నాయకులు కొంతమేరకు వెనకడుగు వేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాతే స్థానిక సమరం లోకి దూకుదామని ఆలోచిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో కొత్త గ్రామపంచాయతీలు కలుపుకొని 868 ఉన్నాయి. 353 ఎంపీటీసీ స్థానాలు 33 జెడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 23 జడ్పిటిసి స్థానాలు, 235 ఎంపీటీసీ స్థానాలు 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జెడ్పిటిసిలు, 178 ఎంపీటీసీ స్థానాలు 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాలలో మండలాలలో ఎన్నికల హడావుడి ప్రారంభమైన క్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని తేల్చి చెప్పింది. ఈ రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వము ఆమోదం తెలుపుతూ ఆర్డినెన్స్ జారీ చేస్తే స్థానిక ఎన్నికలు అనుకున్న. సమయంలోపు జరుగుతాయి. లేని పక్షంలో మరి కొంత జాప్యం జరిగే అవకాశం ఉంది.

# 'మత్తు' కు బానిస అవుతున్న యువత

జోరుగా మత్తు పదార్థాల వినియోగం
విచక్షణారహితంగా సామాన్యులపై దాడులు
వరుస ఘటనలతో జనం బెంబేలు
గంజాయిని అరికట్టడంలో అధికారులు విఫలం
కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల వేడుకోలు



**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి, సెప్టెంబర్ 10 (నినాదం) :** గంజాయి, మద్యం మత్తులో యువత పెడదారి పడుతున్నది. విచక్షణారహితంగా దాడులకు తెగబడుతున్నది. జిల్లాలోనీ హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో వివిధ పార్టీల నాయకులు, యువకులు ఇష్టారీతిన దాడులు చేస్తున్నారు. గంజాయి, మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి వీరంగాలు సృష్టిస్తున్నారు. ఇటీవల గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఊరేగింపులో ఓ వర్గం వారిని మరో వర్గం దారి ఇవ్వలేదని దాడి చేశారు. మరొక ఘటనలో గొర్ల కాపరిపై కొందరు యువకులు విచక్షణారహితంగా పిడుగుద్దులు గుద్దారు.! సౌండ్ చేయడం వల్ల మూగజీవులు బెదిరిపోతాయని వారించినందుకే సదరు బాధితుడి పై యువకులు దాడి చేయడం గమనార్హం. మరొక ఘటనలో యువకులు మద్యం మత్తులో ప్రజలకు వైద్య సేవలు అందించే ఓ ఆసుపత్రి పై దాడి చేసి.. సామగ్రిని ధ్వంసం చేసి వీరంగం సృష్టించారు. ఇంత జరుగుతున్నా స్థానిక నేతలు సదరు యువకులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పోలీస్ స్టేషన్లలో పైరవీలు చేస్తుండటం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని అప్పుడే వారిలో భయం ఉంటుందని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

**చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం..**

యువకులు కొందరు గంజాయి, మద్యం మత్తులో తూగుతూ.. సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ క్రమంలో సదరు వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాల్సిన ఆఫీసర్లు.. ఒత్తిళ్ల కి తలొగ్గి వదిలేస్తుండటం సరి కాదని జనం అంటున్నారు. మత్తులో యువత చిత్తు కావడమే కాకుండా సామాన్యులను సైతం ఇబ్బందులకు గురి చేయడం ఏ మాత్రం సమంజసం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు మత్తు పదార్థాల వినియోగం, మద్యం మత్తు లో కొందరు యువకులు చేసే ఆగడాలకు అడ్డు కట్ట వేయాలని కోరుతున్నారు. నిజానికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే ఎంతటి వారిపై నైనా సంబంధిత శాఖ వారు కఠినంగా వ్యవహరించాలి. కానీ, రాజకీయ ఒత్తిళ్ల కి తలొగ్గి .. వదిలేయడం సరికాదని పలువురు చెబుతున్నారు. మత్తు పదార్థాల కోసం యువకులు తెగబడుతుంటే.. ఆ సరఫరా కి అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు.. ఉదాసీనంగా వ్యవహరిస్తుండటం తో.. తమకు గంజాయి, అక్రమ మద్యం కొనుగోలు, అమ్మకాల కి అనుమతి ఉన్నట్టు కొందరు యువకులు...మత్తు పదార్థాల ను సరఫరా చేస్తున్నట్టు సమాచారం. యువకుల కు ఇదే రీతిన మద్యం, మత్తు పదార్థాల అందుబాటులో ఉంటే.. ఇక సామాన్యులు, వృద్ధులు, ప్రజలు రోడ్లపై కి రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. సంబంధిత శాఖ వారు అక్రమ మద్యం, మత్తు పదార్థాల వినియోగం, సప్లయి పై ఉక్కు పాదం మోపాలని జనం కోరుతున్నారు.

**త్రిబుల్ రైడ్ తో వణుకుతున్న ప్రజలు..**

జమ్మికుంట పట్టణంలో మైనర్లు సైతం త్రిబుల్ రైడ్ చేస్తూ అతివేగంతో ద్విచక్ర వాహనాలను నడుపుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. భారీ శబ్దాలు చేసే సైలెన్సర్లను తమ వాహనాలకు బిగించి అధిక స్పీడుతో రోడ్లపై తిరుగుతూ వాహనదారులను పాదచారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని పోలీస్ అధికారులు పలుమార్లు తల్లిదండ్రులకు పేరెంట్స్ కి అవగాహన కల్పించినప్పటికీ మార్పు రావడంలేదని ఇకపై మైనర్లకు వాహనాలు ఇచ్చిన త్రిబుల్ రైడ్ చేస్తూ పోలీసులకు దొరికితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

**వరుస ఘటనలతో పోతున్న పార్టీ పరువు..**

హుజురాబాద్ నియోజకవర్గంలో పలు భౌతిక దాడులతో పార్టీ పరువు దిగజారిపోతుందని ప్రజలకు సేవ చేయాల్సిన నాయకులు చిల్లర పనులు చేస్తూ పార్టీల పరువు తీస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులంటే భయం లేకుండా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడం ఇక్కడ ఆనవాయితీగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి హుజురాబాద్ జమ్మికుంట ప్రాంతంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి గంజాయి క్రయ విక్రయాలను అరికట్టే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# సాయుధ పోరాటాన్ని వక్రీకరించేందుకు బీజేపీ కుట్ర

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జె.రమేష్**



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 10 (నినాదం) తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించేందుకు బిజెపి కుట్ర చేస్తోందని, దీన్ని మనమంతా తిప్పి కొట్టేందుకు సిద్ధం కావాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జె.రమేష్ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి జె.రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ లు మాట్లాడారు.నిజాం నిరంకుశ పాలన, రజాకార్లు, దొరలు, భూస్వాముల పీడనం నుంచి ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సిపిఐ ఆధ్వర్యంలో జరిగిందని అన్నారు.దొరల దౌర్జన్యం ఆగడాలకు వ్యతిరేకంగా చిట్యాల ఐలమ్మ సిపిఐలో చేరి ప్రజల పక్షాన పోరాటం చేసిందన్నారు.3000 గ్రామాలను దొరల నుంచి విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఉందన్నారు. పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టు వీరులు అమరులయ్యారన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని, బిజెపి హిందూ-ముస్లిం పోరాటంగా చిత్రీకరించే కుట్ర చేస్తోందన్నారు. ప్రజలకు అబద్ధాలు చెప్పి నమ్మించేందుకు ఆపసోపాలు పడుతుందన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి అసలైన వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, ఎర్ర కురుమయ్య, రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో-కన్వీనర్లు శిరీష, శ్రీదేవి, భూమిక, మహిళా నేతలు వెంకటమ్మ, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 10 (నినాదం) :** చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో ఆమె విగ్రహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం మరువలేనిదన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్లు బండారు కృష్ణ, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, సూర్యవంశం గిరి, జోహెబ్ హుస్సేన్, హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, వజ్రాల రమేష్, సాయిలీలా, కవిత, ఆటో యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు



# 13న సిద్దిపేటలో మెగా జాబ్ మేళా

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చొరవ తో సిద్దిపేట లో జాబ్ మేళా
సిద్దిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలి
మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):** సిద్దిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుభవార్త చెప్పారు.. సిద్దిపేటలో ఈ నెల 13న మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతి యువకుల కోసం జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగం చిన్నదా పెద్దదా అని కాకుండా ఎదో ఒక ఉద్యోగం చేస్తా కావాలి అనే తపన ఉండాలనే ఉద్దేశ్యం తో సిద్దిపేట లో ఈ నెల 13మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగింది. అన్నారు 10 క్లాస్ నుండి ఇంజనీర్ చదివిన యువతి యువకులకు మంచి అవకాశాలు రానున్నాయ్.. ఈ జాబ్ మేళా లో 20 కంపెనీ లు 40 మందిలు పాల్గొననున్నారు ఆసక్తిగలవారు కరపత్రం లోని క్యూ ఆర్ కోడ్ లో రిజిస్టేషన్ చేసుకోవాలన్నారు

**స్థలం :** సిద్దిపేటవిపంచి కళానిలయం, బై పాస్ రోడ్డు
సమయం :9am to 5pm




అర్హతలు
బి టెక్ ( ECE, EEE )
గ్రాడ్యుయేషన్ (Any Degree )
ఎం. బి. ఎ, ఎం, సి. ఎ
ఎం.మ్ ఫార్మసి, ఎం టెక్
ఐ టి ఐ (electric, fitter )
ఇంటర్, పదవ తరగతి..

# మదర్ థెరిసా మండల సమాఖ్య కార్యాలయంలో నెలవారీ కార్యవర్గ సమావేశం



**నల్లబెల్లి, సెప్టెంబర్ 10 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మదర్ తెరిసా మండల సమాఖ్య అధ్యక్షురాలు జంగిలి మమత ఆధ్వర్యంలో నెలవారీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డి.ఆర్.డి.ఎ. అదనపు డి.ఆర్.డి.ఓ. రేణుకాదేవి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ మహిళా సంఘంలో ఇంకా సభ్యత్వం పొందని మహిళలు తప్పనిసరిగా సంఘాల్లో చేరాలని సూచించారు. సంఘాల్లో చేరితే మహిళలకు బ్యాంకు లింకేజ్, స్త్రీనిధి రుణాలు లభించి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగవుతుందని వివరించారు.

అలాగే సంఘాల పంచసూత్రాలు అయిన

1. సమావేశం నిర్వహణ
2. క్రమమైన పొదుపు
3. అప్పులు ఇవ్వడం
4. అప్పులు వసూలు
5. పుస్తకాలు రాయడం

గురించి స్పష్టంగా వివరించారు.

మహిళలను ఆర్థికంగా బలపరిచే లక్ష్యంతో ప్రభుత్వం పెట్రోల్ బంకులు, బస్సులు, టీ స్టాల్స్, ప్రొడక్షన్ యూనిట్లు వంటి పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.

సోషల్ మొబలైజేషన్ అంశంలో:
సంఘాల్లో లేని మహిళలను చేర్పించడం
రుద్ర సంఘాల ఏర్పాటు
దివ్యాంగుల సంఘాల ఏర్పాటు
12%-%18 ఏళ్ల బాలికల సంఘాల ఏర్పాటు
అవసరమని సూచించారు.

విద్యా ప్రాధాన్యాన్ని వివరించిన ఆమె, ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ పరీక్షలకు ఫీజు చెల్లించి తప్పనిసరిగా%బ% ఉత్తీర్ణులు కావాలని మహిళలను ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో డిపిఎం దాసు, ఏపీఎం లు రాజు, సారయ్య ,సుధాకర్, ఎమ్మెస్ అధ్యక్షురాలు మమత, ఎమ్మెస్ కార్యదర్శి స్వప్న, కోశాధికారి మౌనిక, సీసీలు యాకూబ్, సాంబయ్య, వెంకట్ పాల్గొన్నారు.

# ఠాగూర్ జూనియర్ కళాశాల ప్రకటన

## సర్టిఫికెట్ల అందజేత

**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 10(నినాదం) :** మరిపెడ (బంగ్లా) యందు గల ఠాగూర్ జూనియర్ కళాశాల యొక్క మేనేజిమెంట్ మారిందని, ఈ కళాశాలలో చదివిన విద్యార్థిని, విద్యార్థులు తమ సర్టిఫికేట్లును నెల రోజుల్లోపు తీసుకొని వెళ్ళగలరని ఠాగూర్ కళాశాల గత నిర్వహకులు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసారు.తరువాత గత ఠాగూర్ కళాశాల మేనేజిమెంట్ జవాబుదారి కాదని పేర్కొన్నారు. విద్యార్థిని,విద్యార్థులు తమ సమయాన్ని వేచించి భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవడానికి, ఉన్నత విద్యలు నేర్చుకోవడానికి సర్టిఫికెట్లు ఎంతో అవసరం కావున అందరూ ఠాగూర్ జూనియర్ కళాశాలకు చేరుకుని తమ సర్టిఫికెట్లను తీసుకోగలరని కోరుతున్నాము.

# ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి



**మల్హర్ సెప్టెంబర్ 10 (నినాదం):** మల్హర్ మండలం కేంద్రం తాడిచెర్ల గ్రామంలో బుధవారం తాడిచెర్ల గ్రామంలో శ్రీ చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా తాడిచెర్ల గ్రామంలో ఐలమ్మ విగ్రహం దగ్గర రజకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పావురాల ఓదేలు మరియు మండల ఉపాధ్యక్షుడు కనుకూల రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీ పైడాకుల సమ్మయ్య ,గ్రామ శాఖ అధ్యక్షులు పైడాకుల లక్ష్మయ్య ,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పైడాకుల రాజసమ్మయ్య, గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు పైడాకుల పోచ మల్లయ్య వీరితోపాటు రజక సోదరులు మరియు ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు తగిలి దున్నపోతు మృతి

**గోదావరిఖని సెప్టెంబర్ 10 (నినాదం):** ఎన్టీపీసీ నర్రసాలపల్లి కి చెందిన మేకల సరిత వైఫ్ ఆఫ్ మేకల గట్టయ్య గత కొన్నేళ్లుగా బర్రె పాలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు.7 తేదీ శనివారం రోజున ఉదయం వదిలిన దున్నపోతు సాయంత్రం అయినా రాకపోయేసరికి వెతకడం తో గంగానగర్ లారీ యార్డ్ వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు తగిలి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయింది.దీంతో నష్టపరిహారం చెల్లించాలని మేకల సరిత ఈ సందర్భంగా సంబంధిత అధికారులను కోరుతుంది.

